# జనవరి - 2014
# రాశిఫలాలు
# <u>సింహం</u>

**మొదటి వారం :** కొత్త విషయాలు గ్రహిసిస్తారు. ఇంటాబయటా  మీదే పై చేయిగా ఉంటుంది. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో ఆసక్తిచూపుతారు. ప్రముఖు లతో క్రియాశీలాత్మక చర్చలు జరుపుతారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార మవుతాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో ఎదురైన చికాకులు తొలగుతాయి. కార్యలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. నిత్యం ఆదిత్య హృదయం పఠించండం చెప్పదగినది.

**రెండవ వారం :** ప్రభుత్వ సంబంధమైన పనులు సానుకూల పడతాయి. గతంలో కాదని తిరస్కరించిన వ్యవహారాలను పునఃపరిశీలించుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. సంగీత, సాహిత్యాలు అధికంగా ఆకర్షిస్తాయి. స్తబ్దతలో ఉన్న కార్యక్రమాలలో చలనం తీసుకురావడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా యధాతథ స్థితి కొనసాగుతుంది. కారణాలు ఏవైనప్పటికీ అన్యమనస్కంగా ఉంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. దూరప్రాంత ప్రయాణాలకు గాను తేదీలను ఖరారు చేసుకుంటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి  స్నానమాచరించండి.

**మూడవ వారం :** చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఋణాలు తీరుస్తారు. ప్రముఖులను కలుసుకుని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.  ఇంటర్వ్యూ లలో విజయం సాధిస్తారు. సోదరులను మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. ఉద్యోగాలలో పదోన్నతి అవకాశాలు మీరు ఆశించిన స్థాయిలో ఉండవు. ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. లక్ష్య సాధన కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తారు.

**నాలుగవ వారం :** ఈ వారంలో ఏర్పడుతున్న సూర్యగ్రహణం వలన ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. గ్రహణ సంబంధిత జాగ్రత్తలను పాటిస్తూ.... శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోవడం, నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది. కీలకమైన వ్యవహారాలను, ముఖ్యమైన నిర్ణయాలను తాత్కాలికంగా వాయిదా వేయండి. ఆర్థిక విషయాలలో మెలకువలు అవసరం. కుటుంబ వాతావరణం మెరుగ్గా ఉంటుంది. రాజకీయ రంగంలోని వారు జాగ్రత్తగా మెలగవలసిన కాలం. ప్రత్యర్థుల ప్రణాళికలను గమనిస్తూ...కాలం కోసం వేచి ఉంటారు. ఆహార, ఆరోగ్య నియమాలను ఎంతగా పాటిస్తే అంతగా లాభపడతారు.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## <u>సింహం</u>

**మొదటి వారం :** వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. వ్యక్తిగత పురోభివృద్ధికి మరింతగా శ్రమించవలసి ఉందని భావిస్తారు. ఆర్థిక స్థితిగతులు అంతంత మాత్రంగానే ఉంటాయి. ఉపయుక్తంలేని బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది. సలహాలు, సూచనలు ఇచ్చే వారు ఎక్కువగా ఉంటారు.విధానపరమైన ముఖ్య విషయాలలో మీ అభిప్రాయాలలో రాజీధోరణి ఏర్పడుతుంది. వ్యాపారస్తులు తమ అనుభవాన్ని రంగరించి మెలకువతో మెలగగలిగితే నష్టాల నుండి బయటపడగలుగుతారు. ప్రత్యర్థ వర్గాన్ని ఎదుర్కొన వలసి వస్తుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ ధూపం వేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అవకాశాలు ప్రయత్నం మీద లాభిస్తాయి. ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. దూరపు బంధువులను కలుసుకుని సంతోషంగా గడుపుతారు. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొనడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందడానికి వేచి ఉండవలసి ఉంటుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు. నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఓ వర్గానికి చేరువ అవడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**మూడవ వారం :** కార్యదక్షతను కనబరుస్తారు. అయితే మానసకి వత్తిడి అధికంగా ఉంటుంది. కోర్టు తీర్పులు అనుకూలమైన మలుపు తిరుగుతాయి. తమ స్వార్థాన్ని దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా మీలో స్నేహం నటిస్తున్నది ఎవరన్నది తెలుసుకోగలుగుతారు. మీ మనోభావాలను అర్థం చేసుకుని అధికార గణం వలన లాభపడతారు. కిందపడ్డా మీదే పై చేయి అన్నవిధంగా మొండిగా వ్యవహరిస్తారు. ధన వ్యయం అధికంగా ఉంటుంది. అయితే ఖర్చులు శుభకార్యాలకు సంబంధించినవి కనుక ఎక్కువగా ఆలోచించరు. విద్యారంగంలో సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మీ సంతోషానికి కారణం అవుతుంది.

**నాలుగవ వారం :** సక్రమంగా బాధ్యతలను నెరవేరుస్తారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ఆశించిన ఋణాలు లభిస్తాయి. విదేశీయాన వ్యవహారాలు సానుకూల పడతాయి. అర్థంలేని వివాదాలు చోటు చేసుకుంటాయి. వీటిని మీరు ఎంతమాత్రం లక్ష్యపెట్టరు. అంతర్లీనమైన వేదాంత ధోరణిని కనబరుస్తారు. అన్ని పనులు కార్యాలయంలో మీరే ముందుండి చూసుకోవలసి వస్తుంది. అందుకు తగిన ప్రతిఫలం మాత్రం మీకు ప్రస్తుతం లభించదు. ఈ శ్రమ భవిష్యత్తుకు ఉపకరిస్తుంది. గృహంలో ఒకరికి నూతన ఆదాయ మార్గం లభిస్తుంది. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# <u>సింహం</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి అంతంమాత్రంగా ఉంటుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలకువ అవసరం. నిత్యం అష్టగణపతి పీఠాన్ని పూజించండి. ఇంటి నిర్మాణ యత్నాలు సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు పొందుతారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. దూరదృష్టితో వ్యవహరించి కొంత ధనాన్ని మదుపు చేస్తారు. సహోదర వర్గంతో ఏర్పడిన భేదాభిప్రాయాలు మబ్బుల వలే విడిపోతాయి. ఉష్ణసంబంధితమైన ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. సాంకేతిక విద్యారంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**రెండవ వారం :** ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మంచి మాటలతో మోసగించే నయవంచకులు మీకు సన్నిహితంగా మెలుగుతారు. ఇటువంటి వారిని గుర్తించి వారి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించండి.

**మూడవ వారం :** శ్రమకు తగిన ఫలితం పూర్తి స్థాయిలో లభించకపోయినా...ఎంతో కొంత ప్రతిఫలం దక్కుతుంది. వ్యర్థమైన ఖర్చులు, ప్రయాణాలు, అర్థం లేని గొడవలు, పంచాయితీలు విలువైన సమయాన్ని హరిస్తాయి. మనుషుల పట్ల నమ్మకం సడలుతుంది. రహస్య పెట్టుబడిబెట్టిన వ్యవహారాలు న్యాయపరమైన చిక్కుల్లో పడతాయి. పొదుపు క్రమశిక్షణ మీకు రక్షణగా నిలుస్తాయి. సంతృప్తి చెందే మీ నైజం వలన ఇబ్బందులను తట్టుకోగల మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. ఇష్టంలేకపోయినా ముఖ్యస్థానాలలోని ఒకరితో కావాలని సాన్నిహిత్యాన్ని పెంచుకుంటారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వ స్వామి వారిని అర్చించండి.

**నాలుగవ వారం :** సాంకేతిక పరమైన ఇబ్బందులు తొలగి ఉన్నతవిద్యను అభ్యసించడానికి గాను బ్యాంక్‌లోన్లు మంజూరవుతాయి. మీ శ్రమకు ఫలితాలను అందుకోగలుగుతారు. చిన్నపాటి పెట్టుబడులతో మీరు ప్రారంభించాలనుకున్న వ్యాపారాలకుగాను కావలసిన వనరులను సమీకరించుకోవడంలో తలమునకలై ఉంటారు. నూతన ఆర్థిక ప్రణాళికను రూపొందించుకుంటారు. కారణం లేని చికాకులు చోటు చేసుకుంటాయి. ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి అలాగని సర్దుకుపోలేని పరిస్థితి ఏర్పడుతుంది. సరికొత్త వ్యూహాలను అమలు పరచడానికి సరియైన సమయం కాదు.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# <u>సింహం</u>

**మొదటి వారం :** సంతాన పురోగతి,విద్యా సంబంధమైన విషయాలు సంతృప్తినిస్తాయి. కొత్త వ్యాపారంలోకి అడుగు బెట్టాలన్న మీ ఆలోచన కొంత ఆలస్యంగా కార్యరూపం దాలుస్తుంది. బంధువుల సహకారం కొంత లభిస్తుంది.ఏక పక్ష నిర్ణయాలు ఏకపక్ష వాదనలు ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు.అన్ని వైపుల నుండి వాస్తవాలు గ్రహించండి.మార్గం మీకే బోధ పడుతుంది. వృత్తి ఉద్యోగాలలో బదిలీ సమస్యగా మారవచ్చు.నూతన ఋణాలు అభివృద్ధికి ఉపయోగపడతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. మరుగున పడినాయి అనుకున్న అంశాలపైన దృష్టిని సారిస్తారు.

**రెండవ వారం :** కుండ బద్దలుకొట్టినట్లు ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. సమస్యలకు గాను కొన్ని పరిష్కార మార్గాలు లభిస్తాయి. చేతి వృత్తి పనివారికి అనుకూలంగా ఉంటుంది. ఆదాయ వ్యయాలను సరిచూసు కుంటారు. పొదుపుపైన దృష్టిని సారిస్తారు. సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా కొనియాడబడతారు. దూర ప్రాంతంలో ఉన్న మీ వారి యోగక్షేమాలు మీ మానసిక సంతోషాన్ని ధైర్యాన్ని కలిగిస్తాయి. క్రయవిక్రయాలలో ధనాన్ని ఇచ్చిపుచ్చుకునేటప్పుడు సాంకేతికపరమైన లోటుపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించండి. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు. కుటుంబ పరంగా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండడం మంచిది. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో నిత్యం ధూపం వేయండి. సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. గృహ ప్రవేశాది శుభకార్యాలలో పాల్గొంటారు. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నటువంటి సన్నిహిత వర్గంపైన ఆగ్రహాన్ని ప్రదర్శిస్తారు. చిత్రమైన మానసిక ప్రవృత్తి కలిగిన వారితో కలిసి పనిచేయవలసి వస్తుంది. వారాంతంలో కొన్ని అనుకూలమైన మార్పులు గోచరిస్తున్నాయి.

**నాలుగవ వారం :** శుభకార్యాలను అనుకున్న విధంగా నిర్వహించగలుగుతారు. విద్యాపరంగా ఉన్నతి గోచరిస్తోంది. ఓ పొరపాటు సమాచారం విని అదే నిజమని భ్రమిస్తారు. అయితే ఇందువలన లాభనష్టాలు రెండూ ఏర్పడవు. తల్లిదండ్రులు లేక ఆప్తులతో కలిసి భవిష్యకార్యాచరణకు గాను కొంత ధనాన్ని సహాయంగా కోరతారు. జీవన శైలిలో మార్పులు చేయడానికి ఇష్టపడరు. సంతానాన్ని సాంప్రదాయమైన మార్గంలో నడిపించడానికి నడుంబిగిస్తారు. సహోద్యోగులతో ఏర్పడిన విభేదాలు సమసి పోతాయి. పేరెన్నికగన్న సంస్థలో సభ్యత్వాన్ని తీసుకుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్రను పోషిస్తారు.

# మే - 2014

# రాశిఫలాలు

# <u>సింహం</u>

**మొదటి వారం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువు లను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. వాహనాలు, స్థలాలు, కొనుగోలు  యత్నాలు చేస్తారు. విలువైన వస్తువులు, వస్త్రాలు, ఆభరణాల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. నూతన పెట్టుబడులకు అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. నిత్యం విష్ణు సహస్రనామ పారాయణ చేయడం చెప్పదగినది. విహార యాత్రలు చేస్తారు.

**రెండవ వారం :** ఉద్యోగ వ్యాపారస్తులకు చెప్పుకోదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు. మీ మాటలకు గౌరవించేవారు మంచివారు కాని వారు చెడ్డవారు అనుకోవడం లాభించే అంశంకాదు గనుక ఇతరుల అభిప్రాయాలకు కూడా విలువ నివ్వడానికి ప్రయత్నించండి. కొత్త ప్రణాళికలను రూపొందించుకుంటారు. వాటిని అమలు చేయడానికి శ్రీకారం చుడతారు. సౌందర్యసాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. కుటుంబంలోని పోరు అధికమవుతుంది. అభివృద్ధి కార్యక్రమాలు ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్న విధంగా ఉంటాయి. సంతానం కోరుకున్న వసతులను సమకూర్చడం కష్టతరంగా పరిణమిస్తుంది.

**మూడవ వారం :** ఆర్థిక పరిస్థితి ఆశించినంతగా ఉండదు. సోదరులు, మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. గృహం, వాహనాలను కొనుగోలు యత్నాలు వాయిదా వేయండి. దూరపు బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.ప్రము ఖులతో పరిచయాలు ఏర్పడతాయి.ముఖ్యమైన విషయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.స్థిరాస్తులకు సంబంధించిన అంశాలలో స్పష్టత  ఏర్పడదు. ఫైనాన్షి యల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. నిత్యం ఆరావళికుంకుమతో శ్రీమహాలక్ష్మీదేవిని  అర్చించండి.

**నాలుగవ వారం :** వాయిదా పడతాయి అనుకున్న కార్యక్రమాలు సానుకూల పడతాయి. సానుకూల పడతాయి అనుకున్న కార్యక్రమాలు వాయిదా పడతాయి. మీలోని కొత్తకోణం వెలుగు చూస్తుంది. ఎదుటివారు చెప్పేది గుడ్డిగా నమ్మకుండా నిజానిజాలను విశ్లేషించుకోవడం మంచిది. ఋణాలు చేయడం, ఋణాలు తీర్చడం సర్వసాధారణమైన విషయంగా పరిణమిస్తుంది. మిత్రబృందంలోనికి కొత్తవారు చేరతారు. వినోద కార్యక్రమాల పైన ఇష్టతను కనబరుస్తారు. అన్నింటికీ దూరంగా ఏకాంతంగా కొంతకాలం గడపాలనుకుంటారు.  పరిస్థితులుఅందుకు సహకరించవు. నిత్యం నాగసింధూరం  ధరించండి.

# జూన్ - 2014

# రాశిఫలాలు

## సింహం

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సోదరులు, మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. దీర్ఘ కాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. అనవసర విషయాలలో జోక్యం వద్దు. సంతాన విద్యావిషయంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాల్లో సాహసవంతమైన నిర్ణయాలు తీసు కుంటారు. నిత్యం అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులు కలిపి దీపారాధన చేయండి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఏ విషయంలోనైనా తొందరపాటు తగదు.

**రెండవ వారం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.బంధువుల ఆగమనం సంతోషానికి కారణం అవుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులను కలిసి సహాయ సహకారాలు కోరతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. వాహన సౌఖ్యం పొందుతారు. పరుల విషయంలో మాత్రం జోక్యం వద్దు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు. కొంతమందికి మీ ప్రాధాన్యత ఆకస్మికంగా గుర్తుకు వస్తుంది.

**మూడవ వారం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. ఋణవత్తిడుల నుండి కొంత మేర బయటపడతారు. ముఖ్యమైన విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగ,వివాహ యత్నాలు ఫలిస్తాయి.ప్రతి విషయం ఒకటికి రెండుసార్లు ఆలోచించి ముందడుకు వేయడం చెప్పదగిన సూచన. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవిని పూజించండి. కీలకమైన విషయాలలో మీదే పై చేయిగా ఉంటుంది. శత్రువర్గం చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టగలుగుతారు.

**నాలుగవ వారం :** ఓ సందర్భంలో మంచికి పోయి చెడ్డవారవుతారు. అనంతమైన కాలచక్రంలో కష్టసుఖాలు సర్వసాధారణమేనని భావిస్తారు. ప్రతికూల వాతావరణంలో అనుకూల ఫలితాలను సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు. ఆర్థిక విషయాలలో ఎంత జాగ్రత్తలు తీసుకొనగలిగితే అంతమంచిది. వ్యాపార పరంగా పోటీని ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. మిత్రుల ప్రోద్బలం మీద ఓ కార్యక్రమాన్ని నిర్వహించడం గానీ ఁధ్యవర్తిత్వం వహించడం గానీ చేస్తారు. వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఈ వారం కాలం గడుస్తుంది. నిత్యం కాలభైరవాష్టకం పఠించడం చెప్పదగినది.

# జూలై - 2014
# రాశిఫలాలు
# <u>సింహం</u>

**మొదటి వారం :** ఈ వారం కాలం అనుకూలంగా ఉన్నట్లు భావిస్తారు. ముక్కుమీద కోపంను అదుపులో ఉంచుకోవడం మంచిది. వ్రాత పూర్వక ఒప్పందాలుకలిసి వస్తాయి. చిరు పరిచయం కలిగిన వారితో సంబంధాలు మరింత బలపడతాయి. సమాజంలోని ఉన్నతమైన స్థానాలలోని వారికి సన్మానాలను, సత్కారాలను చేస్తారు. అందువలన మంచి పేరును కూడా పొందుతారు. రాజకీయాలపైన దృష్టిని సారిస్తారు. మీడియా వలన లాభపడతారు. విదేశాలలో విద్యను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది. ప్రత్యక్షంగా గానీ,పరోక్షంగానీ మీకు లాభించే ఒకానొక లేఖ చేరవలసిన చోటుకు వారాంతంలో చేరుతుంది.

**రెండవ వారం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. నైతిక ధర్మాన్ని విస్మరించి ప్రవర్తిస్తున్నారనే నిందలు ప్రచారంలో ఉంటాయి. మనం సన్మార్గంలో పయనిస్తే మనకు భగవంతుడు అండగా నిలుస్తాడని భావిస్తారు. అదేవిధంగా నడచుకుంటారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు కుటుంబ బరువు బాధ్యతలు, వ్యక్తిగత పురోభివృద్ధి, చర్చలు సమావేశాలతోటి క్షణం తీరిక లేకుండా గడియారంతో సమానంగా పరుగులు పెడతారు. ఈ క్రమంలో నిద్రాహారాలను సమయానికి తగిన విధంగా అందుకోలేక పోతారు. చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా ఆలోచిస్తారు. నిత్యం ఎరుపు రంగు వత్తులతో దీపారాధన చేయడం చెప్ప దగినది.

**మూడవ వారం :** ఈ వారంలో ఏర్పడుతున్న సూర్యగ్రహణం వలన మిశ్రమ ఫలితాలను అందుకుంటారు. నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది. పాత సమస్యలు కొత్తకోణంలో తారసపడతాయి. తాత్కాలికంగా ఏర్పడే ఇబ్బందులను సమర్ధవంతంగా ఎదుర్కొనగలుగుతారు. మీకు ఎంతమాత్రం సంబంధంలేని విషయాలను తలకెత్తుకొని శ్రమించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. భాగస్వామ్య వ్యాపారాలలో మెలకువలు అవసరం. ఉద్యోగస్తులు ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** మబ్బులు వీడి సూర్యకిరణాలు ప్రకాశించినట్లుగా మరుగున పడిన అంశాలలో నిదానంగా ఉన్నతి ఏర్పడుతుంది. మీ కష్టాన్ని అర్థం చేసుకునే మిత్రవర్గం అందుబాటులో ఉంటారు. మంచిగా కనబడే వారంతా మంచివారు కాదని నిరూపించే విధంగా ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. ప్రజాసంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. రాజకీయరంగంలోని వారు, ఫైనాన్షియల్ రంగంలోని వారు ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడానికి అనుకూలమైన కాలం కాదు. నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను అవకాశాలు లభిస్తాయి.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
# <u>సింహం</u>

**మొదటి వారం :** ధైర్యం చేసి తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి ఉద్రిక్తులవుతారు. వివాహాది శుభకార్య ప్రయత్నాలు సానుకూల పడతాయి. వృత్తి సంబంధమైన, ఆరోగ్యపరమైన చికాకులు తప్పక పోవచ్చు. ఆదాయ వ్యయాలలో సమతుల్యతను సాధించడానికి కసర్తులు చేస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు. మూడవ వ్యక్తి ప్రమేయం కుటుంబంలో చోటు చేసుకోనంతవరకు మానసిక ప్రశాంతతకు భంగం వాటిల్లదు. యోగాపైన దృష్టిని సారించండి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి. వారాంతంలో కొన్ని అనుకూల ఫలితాలను అందుకుంటారు. అధిక ధనవ్యయాన్ని నిలువరించడానికి చేసే ప్రయత్నాలు పెద్దగా ఫలించవు.

**రెండవ వారం :** మీకు అందవలసిన బకాయిలు, బిల్స్, క్లైమ్స్ సగానికి పైగా చేతికంది వస్తాయి. వ్యాపార రహస్యాలను బయటకు వెల్లడి చేస్తున్న వారిని కట్టుదిట్టంగా పట్టుకొని తగిన చర్యలు తీసుకుంటారు. విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు మొదలైనవి అనుకూల ఫలితాలనిస్తాయి. మీరు చేసే నూతన ప్రయత్నాలు అనుకూలించే సూచనలున్నాయి. అయితే మీ వెన్నుతట్టి ప్రోత్సహించేవారు కరువవుతారు. ఎక్కువగా అనేకాంశాలలో ఒంటరి పోరాటం చేయవలసి వస్తుంది. ప్రయోజనాలకు మాత్రం ముప్పు వాటిల్లదు. ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉంటారు. తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం మంచిది.

**మూడవవారం :** ఆప్తుల ప్రోత్సాహం మీద ఇష్టం లేకపోయినా కొన్ని కార్యక్రమాలు నిర్వహించ వలసి వస్తుంది. మధ్యవర్తిగా మంచి పేరును గడిస్తారు. మీలోని జిజ్ఞాస, పట్టుదల, కృషి ఈవారం మీ కార్య విజయానికి కారణం అవుతాయి. కొనుగోలు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పనులు సానుకూల పడతాయి. బ్యాంక్ లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ తగు జాగ్రత్తలు పాటించండి. కోర్టు వ్యవహారాలు మూడు వంతులు అనుకున్న బాటలో పయనిస్తాయి. ప్రత్యర్థులకు గట్టిపోటీనిస్తారు. నిత్యం గృహ, వ్యాపార కేంద్రాలలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది

**నాలుగవ వారం :** వత్తిడి నుండి బయటపడటానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇంటిలోని వారి సలహాలు, పెద్దల సహాయ సహకారాలు లభిస్తాయి. కొన్ని నిందలను మోయకతప్పని పరిస్థితి ఏర్పడే సూచనలున్నాయి. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకు లేర్పడవు. చిన్నపాటి కొనుగోళ్ళను సాధిస్తారు. మీకు చేరువగా ఉంటూ.. మీ రహస్యాలను శత్రువర్గానికి చేరవేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండండి. ప్రయాణాలు చేస్తారు. కాంట్రాక్టులు ప్రయాస మీద లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు ఓ కొలిక్కిరావు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
## <u>సింహం</u>

**మొదటి వారం :** ఆర్థికస్థితి అనుకూలంగా వుంటుంది. మీ వారికి అండగా నిలవాలని విశేషంగా కృషి చేసి విఫలమవుతారు. బంధువులతో  స్వల్ప విభేదాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి.  సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. వృత్తి, వ్యాపారాలలో కొంత పురోగతి సాధిస్తారు.  కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు వుంటాయి. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.  జీవిత భాగస్వామి సలహాతో కీలకమైన  మార్పులు చేస్తారు. దైవానుగ్రహం మీకు తోడుగా ఉంటుంది. ధనమే ప్రధానమని నిరూపించే విధంగా ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి  స్నానమాచరించండి.

**రెండవ వారం :** వ్యాపార ఆర్థిక లావాదేవీలలో సందర్భోచితంగా వ్యవహరిస్తారు. సోహదరీ సహోదర వర్గానికి మీ సహాయ సహకారాలు అందిస్తారు. వస్తు భద్రతపట్ల జాగ్రత్తలు పాటించాలి.  ప్రతి చిన్న విషయాన్ని మనసుకు తీసుకోవడం, గోరంతకు కొండంతలుగా ఆలోచించడం మంచిది కాదు.   సామాజిక సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన కార్యక్రమాలు ప్రారంభించడానికి తగిన సమయం కాదు. గుడ్డిగా ఎవరినీ నమ్మకుండా విచక్షణతో వ్యవహరించడం వలన  లబ్దిని పొందుతదారు. గృహ అవసరాల నిమిత్తం ధనాన్ని ఖర్చు చేస్తారు. నిత్యం ఎరుపురంగు వత్తులతో దీపారాధన చేయండి.

**మూడవ వారం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు సమసి పోతాయి. గతంలో దూరమైన పలు అవకాశాలు దగ్గరకు వచ్చే సూచనలున్నాయి.  కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. మీ పరపతి పెరుగుతుంది. సోదరుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. అవసరాలకు సరిపడా ధనాన్ని సముపార్జించుకోగలుగుతారు. స్తబ్దతలో ఉన్న క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. నరఘోష అధికంగా వుంటుంది. నాగసింధూరం ధరించండి. వాహన యోగం పొందుతారు. కావు అని భావించిన వ్యవహారాలలో చురుకుదనాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తారు.

**నాలుగవ వారం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.  కీలక నిర్ణయాలలో  జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు. విహార యాత్రలు, దూరప్రాంత ప్రయాణాలు చేసేటప్పుడు ఆహార ఆరోగ్య నియమాలు పాటించండి. బంధుమిత్రుల సమాగమనం మానసిక సంతోషానికి కారణం అవుతుంది. సహోదరీ వర్గానికి సహాయ సహకారాలను అందిస్తారు. ప్రముఖులతో పరిచయాలు మరింతగా బలపడతాయి. ఋణాలు తప్పకపోవచ్చు. భక్తి శ్రద్ధలతో అమ్మవారిని అరావళి కుంకుమతో అర్చించడం మీకు చెప్పదగినది.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## సింహం

**మొదటి వారం :** ఆదాయ మార్గాలు మెరుగుపడతాయి. చేపట్టిన కార్యక్రమాలలో విజయం నామమాత్రంగా సాధిస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతులు వుంటాయి. రాజకీయ రంగాలలోని వారికి అనుకూల కాలం. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి. కొత్త బాధ్యతలు తీసుకుంటారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. అసూయా ద్వేషాలతో కాలాన్ని వృధాగా గడుపుతున్న వారికి నచ్చజెప్పవలసిన పరిస్థితి నెలకొంటుంది.

**రెండవ వారం :** పనులు సకాలంలో పూర్తి చేయడానికి విశేషంగా కృషి చేస్తారు.అందుకు గాను అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. సోదరులకు ధన సహాయం చేస్తారు. వాహన కొనుగోలు యత్నాలు చేస్తారు. విద్య, వైద్య కళ రంగాలలోని వారికి ఊరట కలుగుతుందని చెప్పవచ్చు. విందు, వినోదాలు శుభ కార్యాలలో పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. కుటుంబ పరంగా ఖర్చు అధికంగా ఉంటాయి.విషయాలలో అస్పష్టత చోటుచేసుకోవడం వలన నిర్ణయాలు తీసుకోవడం కష్టం అవుతుంది. మేధావుల సహాయ సహకారాలు లభిస్తాయి.

**మూడవ వారం :** ఋణాలు కొంతవరకు తీరుస్తారు. సంతాన పురోభివృద్ధి ఆశాజనకంగా వుంటుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు వహించండి. నమ్మి మోసపోయే అవకాశాలు ఉన్నాయి. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. మీడియావల్ల లాభపడే అవకాశాలు ఉన్నాయి. అప్రయ త్నంగా అందివచ్చిన అవకాశం నూతన ఉత్సాహం కలిగిస్తుంది. చిన్నచిన్న విషయాలలో కూడా జాగ్రత్త పడడం చెప్పదగిన సూచన. ఉన్నతాధికారుల వలన కొంత ఇబ్బంది కలుగుతుంది. హనుమాన్ చాలీసా పారాయణ చేయడం మంచిది. ఒకటికి పదిగా ఆలోచించే విధానానికి స్వస్తి చెప్పండి.

**నాలుగవ వారం :** పాత ఋణాలు తీర్చడానికి గాను పాత ఋణాలు చేస్తారు. పరిశోధన పట్ల అభిరుచిని కనబరుస్తారు. పనిభారాన్ని తగ్గించుకోవడానికి కొంత భాగాన్ని ఇతరులకు అప్పగిస్తారు. క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తారు. నూతన ఉద్యోగావకాశాలకు గాను మీరు చేసే ప్రయత్నాలు సానుకూల పడతాయి. నిజమైన శత్రువులెవరో తెలుసుకోగలుగుతారు. కుటుంబ సభ్యులతో స్వల్పమైన అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. సర్వసాధారణమైనటువంటి విషయాలను లెక్కపెట్టరు. ఎక్కువగా ఊహాలోకాలలో విహరిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
# <u>సింహం</u>

**మొదటి వారం :** ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేయగలుగుతారు. పనులు సజావుగా సాగుతాయి. ప్రధానంగా పొదుపుపైన దృష్టిని సారిస్తారు. మీ ఆలోచనలకు కార్యరూపాన్నిస్తు ఒక నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. గాలిలో దీపం పెట్టి దేవుడిపై భారం వేయడం వలన ఒరిగేదేమీ లేదని సంతానానికి నచ్చజెప్పుతారు. వారిని ఒక క్రమపద్ధతిలో నడిపించగలుగుతారు. ఋణాల మీద పెరుగుతున్న అధికవడ్డీలను తగ్గించుకోవడానికి గాను మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. ఆలసటను కలిగి ఉంటారు. ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకోవడం, ఇతరులకు సలహాలను ఇవ్వడం కూడదు.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. దిన చర్యలలో మార్పులు చేయాలనుకునే మీ ఆలోచన కార్యరూపం దాల్చదు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు. సంఘంలో ఆదరణ లభిస్తుంది. వృత్తి వ్యాపారాలలో మంచి మార్పులు వుంటాయి. వత్తిడికి గురి కాకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోగలుగుతారు. ఒక నూతన వ్యక్తి పరిచయం మీకు ఎంతగానో ఉపకరిస్తుంది. రోజూ వారి ప్రయాణాలలో స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొన వలసి వస్తుంది. రాజీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** ఈ వారం పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల దిశలో ఉంటాయి. విదేశీయ యత్నాలు ఫలిస్తాయి. వివాహాది శుభకార్యాలు సానుకూల మవుతాయి. ఎప్పుడూ మిమ్ములను వ్యతిరేకించే వర్గము మీకు తాత్కాలికంగా సన్నిహితం కావడం జరుగుతుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూలంగా వుంటుంది. చిరకాల ప్రత్యర్థులను అధిగ మించాలన్న మీ ప్రయత్నాలు నెరవేరతాయి. కోపాన్ని అదుపు చేసుకోవాలి లేని పక్షంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటారు. భాగస్వామ్య వ్యాపారాలలలో భాగస్వాముల పాత్ర నామమాత్రమవుతుంది.

**నాలుగవ వారం :** ప్రతి విషయానికీ ఆందోళన పడడం, భయపడడం మానుకుంటారు. సహకరించని వర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా ముందుకు సాగుతారు. అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు ముడి పడతాయి, అనుకూల ఫలితాలు వస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. కోర్టు వ్యవహారాలు మలుపు తిరిగి మీకు అనుకూలం అవుతాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది. కీలకమైన పత్రాలకు అనుబంధం చేయవలసిన పత్రాలను కూడా ఒకటికి రెండుమార్లు పరిశీలించుకోండి. అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులను కలిపి దీపారాధన చేయడం శ్రేయస్కరం.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
## సింహం

**మొదటి వారం :** ఉత్తరప్రత్యుత్తరాలను సాగిస్తారు. వైరి వర్గం కుట్రలను గమనించి తొందరపడకుండా అదును కోసం ఎదురు చూస్తారు. లీజులు, లైసెన్సులను తిరిగి పొందడానికి చేసే ప్రయత్నాలలో స్వల్ప ఆటంకాలు ఎదురౌతాయి. విదేశాలలోని మీ వారి యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి. మంచిరోజులు రాబోతున్నాయి. అనే భావన కలిగించే విధంగా ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. దీర్ఘకాలిక పెట్టుబడులలో కొంత ధనాన్ని పొదుపు చేస్తారు. మిత్రవర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి. నిత్యం కనకధారాస్తోత్రం పఠించడం మేలు చేకూరుస్తుంది.

**రెండవ వారం :** ఈ వారం న్యాయబద్ధమైన మీ వాదనలకు గాను అధికారుల అండదండలు లభిస్తాయి. సహోదర, సహోదరీ వర్గంతో భేదాభిప్రాయాలను గ్రహస్థితి సూచిస్తోంది. వ్యాపార పరంగా లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. రాజకీయ రంగంలోని వారికి నూతన మార్పులు గోచరిస్తున్నాయి. మిత్రులు చెప్పిన హితవును పాటిస్తారు. శుభవార్తా శ్రవణం చేస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. ప్రజా సంబంధాలను వృద్ధి చేసుకోగలుగుతారు. మంచి, మానవత్వం సేవాధర్మం వంటి విషయాలు ఆలోచింప చేస్తాయి. నిత్యం ఇష్టదేవతాసన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

**మూడవ వారం :** ఆర్థిక వ్యవహారాలు అంతంత మాత్రంగా వుంటాయి. ఏ పని చేపట్టినా, జాప్యం జరుగు తుంది. కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. అష్టగణపతి పీఠానికి ప్రతి రోజు సిద్ధగంధంతో పూజ చేయండి. తొందరపాటు నిర్ణయాలు వద్దు. భూముల క్రయవిక్రయాలు నిదానంగా సాగుతాయి. దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కీలక సమయంలో సన్నిహిత వర్గం నుండి ఆర్థిక సహాయాన్ని అందుకుంటారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు. శుభవార్తలు వింటారు.

**నాలుగవ వారం :** ఈ వారంలో ఏర్పడుతున్న చంద్రగ్రహణానికి సంబంధించి తగు జాగ్రత్తలు పాటించండి. సంతానం మీద ఆపేక్ష కొద్దీ వారు చెప్పిన ప్రతిదానికీ అంగీకరించకుండా మంచి చెడులను విశ్లేషించుకొని అడుగులను ముందుకు వేయండి. ప్రయాణాలు, విహార యాత్రలు వాయిదా వేసుకోవడం మంచిది. దేవాలయ సందర్శనం చేస్తారు. మీ మనస్సులోని భావాలను అరమరికలు లేకుండా మిత్ర బృందంతో పంచుకుంటారు. వ్యక్తిగత పురోభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సరికొత్త నిర్ణయాలను తీసుకుంటారు. వాటిని అమలు చేయడానికి సన్నద్ధమవుతారు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.